ప్రజాశక్తి
సోమవారం 13 మే 2024 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

నేడే సమరం



- రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీలకు పోలింగ్
- సర్వం సిద్ధం చేసిన అధికారులు



సామగ్రితో కేంద్రాలకు తరలి వెళ్తున్న పోలింగ్ సిబ్బంది

సార్వత్రిక ఎన్నికల సమరంలో కీలక ఘట్టమైన పోలింగ్‌ను సోమవారం నిర్వహించనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలకు, 14 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల్లో కీలకమైన పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలకు, 14 అసెంబ్లీ స్థానాలకు సోమవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 2,204 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1096 ప్రాంతాల్లో ఆ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి ప్రాంతంలో కనీసం ఒక వీల్ చైర్, 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒక్కటే లొకేషన్‌లో ఉన్నట్లయితే 2 వీల్ చైర్లు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. 2,204 పోలింగ్ కేంద్రాలలో కూడా ప్రతి మండలానికి ఒక్కటి చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. అదే విధంగా 30 ఏళ్ల వయసు లోపల ఉండే వారు నిర్వహించే 2 యూత్ పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ మొత్తం మహిళ సిబ్బంది నిర్వహించే 8 మహిళ పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ మొత్తం వికలాంగులు నిర్వహించే 2 వికలాంగ పోలింగ్ కేంద్రాలను ఈ విధంగా మొత్తం 3 రకాల ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. 18 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, 320 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల లోపల ఏ నెట్వర్క్ పని చేయనందున, వాటిలో విహెచ్‌ఎఫ్ సెట్లను ఏర్పాటు చేశారు. 12,714 మంది పోలింగ్ సిబ్బంది అవసరం ఉండగా 14,561 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. 4,827 మంది పిఒ, ఎపిఒలను, 8,974 మంది ఒపిఒలను, 340 మంది మైక్రో అబ్జర్వర్లను, 232 మంది సెక్టార్ అధికారులను నియమించారు. పార్లమెంట్ పోలింగ్ కోసం 4,366 బ్యాలెట్ యూనిట్లను, 2,203 కంట్రోల్ యూనిట్లను, 2,346 వివిప్యాట్‌లను వినియోగించనున్నారు. అసెంబ్లీ స్థానాల పోలింగ్ కోసం 2,912 బ్యాలెట్ యూనిట్లు, 2,629 కంట్రోల్ యూనిట్లు, 2,801 వివిప్యాట్‌లను వినియోగించనున్నారు. పోలింగ్ సందర్భంగా 5 కంపెనీల ఎస్ఎస్‌బి బలగాలను,

వార్త 3లో



తాగునీటి కోసం అవస్థలు పడుతున్న మహిళలు

నీటి కోసం తిప్పలు...

- తాగునీరు లేక పి.కోటకొండలో ఇబ్బందులు
- ట్రాక్టర్ల ద్వారా తెచ్చుకుంటున్న గ్రామస్తులు

మండలంలోని పి.కోటకొండ గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్ల ద్వారా నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. గ్రామంలో దాహార్తి తీర్చుకోవడానికి తాగునీరు దొరకడం లేదు. కానీ కర్ణాటక మద్యం మాత్రం ఫుల్‌గా దొరుకుతుందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడంలో పాలకులు, అధికారులు విఫలమైనట్లు వాపోతున్నారు.

ప్రజాశక్తి - దేవనకొండ

గ్రామంలో సుమారు 13 వేల జనాభా ఉంది. గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి రక్షిత నీటి పథకానికి సంబంధించి రెండు బోర్లు ఉన్నాయి. సంతమార్కెట్, రాంబావి వీధి, ప్రధాన రహదారి వీధి కుళాయిలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ కనీస అవసరాలకు, తాగునీటిని వ్యవసాయ బావులు, బోర్ల దగ్గరికి వెళ్లి ట్రాక్టర్ల సహాయంతో తెచ్చుకొనే పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో మాత్రం మా పార్టీకి ఓటు వేయాలని వివిధ పార్టీల నాయకులు అడుగుతున్నారే తప్ప మా సమస్యను తీర్చడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈసారి ఎన్నికల్లో నీటి సమస్యను పరిష్కరిస్తామని

వార్త 3లో



కర్నూలు నియోజకవర్గ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

పోలింగ్ 7 గంటలకు మొదలవ్వాలి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

వార్త 3లో

అన్నిచోట్ల సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ కచ్చితంగా మొదలు కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్రి ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నంద్యాల పోలీసులకు

'అల్లుఅర్జున్' ఎఫెక్ట్

- చర్యలకు ఈసీ ఆదేశం



ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసి అభివాదం చేస్తున్న అల్లు అర్జున్ (ఫైల్)

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ శనివారం నంద్యాలలో పర్యటించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డికి మద్దతు పలికిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో అనుమతి లేకుండా జనసమీకరణ చేశారంటూ అల్లు అర్జున్, శిల్పా రవిలపై ఇప్పటికే కేసు నమోదైంది. అయితే ఈ వ్యవహారంలో అల్లుఅర్జున్ ఎఫెక్ట్ నంద్యాల పోలీసులపై పడింది. ఎస్‌పి కె.రఘువీర్‌రెడ్డి, డిఎస్‌పి రవీంద్రనాథ్ రెడ్డి, రెండో పట్టణ సిఐ రాజారెడ్డిలపైన ఛార్జ్ షీట్ ఓపెన్ చేయాలని కేంద్రఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. శాఖపరమైన విచారణ జరిపాలని, 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఇసి అనుమతి లేకుండా కేసు క్లోజ్ చేయొద్దని ఎన్నికల కమిషన్ హెచ్చరించింది. ఎస్పీ

వార్త 3లో



ఎన్నికలకు సర్వం సిద్ధం

రిటర్నింగ్ అధికారి రామలక్ష్మీ

ప్రజాశక్తి-పత్తికొండ

నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధమని పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ బూతుల కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకూడదన్నారు. ప్రజలు తమకు ఇష్టం వచ్చిన రాజకీయ పార్టీలకు స్వేచ్ఛగా తమ ఓటు వేసుకోవచ్చన్నారు.



సి బెళగల్ పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ముఖద్వారం

పోలింగ్ కేంద్రాలు సిద్ధం

ఓటర్లకు భారీగా నగదు పంపిణీ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలో సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మండలంలో 20 గ్రామాలు ఉండగా 39140 ఓటర్లకు గాను 49 పోలింగ్ కేంద్రాలున్నాయి. నేడు ఓటు హక్కును వినియోగించుకోనేందుకు ఓటర్లు సన్నద్ధం అయ్యారు. టిడిపి, వైసిపి పార్టీల మధ్య పోరు హోరుగా ఉంది. ఇక్కడే పోటీలో భాగంగా ఇరు పార్టీలు ఒక్కో ఓటరుకు రూ.1000 చొప్పున భారీగా నగదు పంపిణీ చేశారు. ఓటర్లను ప్రలోబపెట్టేందుకు యథేచ్ఛత్సగా నగదు బదిలీతో పాటు పలు గ్రామాల్లో చికెన్ బిర్యానీలతో విందులు, మందు పంపిణీతో చిందులు ఇలాంటి పరిస్థితులల్లో ఓటర్లు అయోమయంలో పడ్డారు.



గొడుగులు , పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

సచ్చిదానంద స్వామీజీ వారి మాతృమూర్తి జయలక్ష్మి కర్నూలు నగరంలోని సూర్య దేవాలయంలో అనఘా దత్త జ్ఞానబోధ సభా ట్రస్ట్ సభ్యులు మాతృమండలి సభ్యులు అనంతరం జయలక్ష్మి అమ్మ జయంతి సందర్భంగా పేదలకు అన్న ప్రసాదం మరియు గొడుగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ సభ్యులు డాక్టర్ ఆంజనేయులు ,టి. శివరామకృష్ణ , డాక్టర్ సి.ఎ.నగేష్ వర్మ ,డాక్టర్ వైకృష్ణ మోహన్ ,సిఎ,రమేష్ వర్మ , ప్రకాష్ , కృష్ణమూర్తి, మాతృమండలి సభ్యులు శ్రీదేవి , రాజేశ్వరి , నాగజ్యోతి , రమాదేవి , పద్మలత , అనంతలక్ష్మి , సతీష్ శైలజ పాల్గొన్నారు. అనంతరం విశేషంగా శ్రీ సూక్త దుర్గాసూక్త మేధా సూక్త దేవీ భూసూక్త పంచసూక్తములతో విశేషమైన హోమం మహా పూర్ణాహుతి నిర్వహించారు.

4 వేల పోలీసులతో పటిష్ట భద్రత

పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు
సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దష్టి
పోలింగ్ బూత్ పరిసరాల్లో సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలు
- కర్నూలు జిల్లా ఎస్‌పి జి. కృష్ణకాంత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 4000 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామని కర్నూలు జిల్లా ఎస్‌పి జి కష్ణ కాంత్ తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ముందు జాగ్రత్త భద్రతా చర్యలను చేపట్టిందని ప్రజలు స్వేచ్ఛాయుతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆయా నియోజక వర్గాలలో గల అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టామన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించడమే తమ లక్ష్యమని ఇందుకోసం కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లతో పాటుగా వృద్ధులకూ, వికలాంగులు, మహిళలకూ ఏ ఇబ్బందులు తలెత్తకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తోడ్పడాలని అన్నారు. జిల్లాలోని 2,204 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో 320 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అక్కడ మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ బూత్‌ల దగ్గర ఓటర్లు , ప్రజలు గుంపులు, గుంపులుగా గుమి కూడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధి లోపల ఎవరూ గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధంలేని వ్యక్తులను పోలీంగ్ బూత్ లలోకి అనుమతించకూడదన్నారు.

ఎన్నికల విధులకు బందోబస్తు : జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలో న్యాన్ కేడర్ ఎస్‌పి ఒకరు, నలుగురు అడిషనల్ ఎస్‌పిలు , 14 మంది డిఎస్‌పిలు, ఇద్దరు ట్రైనీ డిఎస్‌పిలు, 47 మంది సిఐలు,ఆర్ ఐలు , 74 మంది ఎస్ఐలు ,40 మంది ట్రైనీ ఎస్ఐలు, 477 మంది ఎఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, 8 మంది ఎఆర్ ఎస్ఐలు ,136 మంది ఎఆర్ ఎఎస్ఐ , హెడ్ కానిస్టేబుల్స్, 1051 మంది సివిల్ పోలీసులు , 258 మంది ఎఆర్ పోలీసులు, 812 మంది హోంగార్డులు, 3 ప్లటూన్ల ఎపిఎస్‌పి బలగాలు, 10 కంపెనీల సిపిఎఫ్ పారా మీలటరీ బలగాలు, 150 మంది కర్ణాటక పోలీసులు , 410 మంది కర్ణాటక హోంగార్డులు, 372 మంది ఎక్స్ సర్వీస్ , ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటారన్నారు. విధులలో పోలీసులు అప్రమతంగా ఉండాలని , విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. డ్రోన్ కెమెరాలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ , పోలీసు రూట్ మొబైల్స్ లతో పోలీంగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున ఓటర్లకు అంతరాయం కలిగించేలా చేస్తే పోలీసుశాఖ తీవ్రంగా పరిగణించి ఎంతటి వారినైనా ఉపేక్షించదన్నారు. ఎన్నికల్లో ఏ చిన్న పాటి సంఘటన చోటు చేసుకున్నా అక్కడ విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది సత్వరమే స్పందించాలన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికల ప్రక్రియను అంతా సిసి కెమెరాలతోను, సమస్యాత్మక ప్రాంతాలు డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలతో చిత్రీకరణ చేయాలని తెలిపారు. ఏదైనా అనుకొని సంఘటన జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి నిర్వహించాలని, విధులు కేటాయించిన చోట తమ విధులను పారదర్శకముగా నిర్వర్తించాలని కర్నూలు జిల్లా ఎస్‌పి తెలిపారు.

ఆరోగ్య ప్రదాయిని 'తాటి ముంజలు'

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

తాటి ముంజలు (Palmyra Palm , Ice Apple) తాటిచెట్ల కాయల నుండి లభిస్తాయి. ఇవి వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. ఎండాకాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శనమిస్తాయి. వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని.. తమిళంలో 'నుంగు' అని అంటారు. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికీ ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. లేతగా ఉన్నప్పుడు తాటి ముంజలను తీసి అమ్మితే అవి తాటి ముంజలని, చెట్టు మీదే పండి నటువంటిది తాటి పండు అని అంటారు. ఇవి వేసవిలో ఏప్రిల్, మే మాసాల్లో ఎక్కువగా వస్తాయి.

తాటి ముంజల ఉపయోగాలు

తాటి ముంజలలలో పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, క్యాల్షియం, విటమిన్ ఎ,బి,సి, పుష్కలంగా ఉండడం చేత ఎముకలు బలంగా ఉంటాయి. వ్యాధి నిరోధక శక్తి లభిస్తుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం సమస్య ఉండదు. వేడిమిని తగ్గిస్తుంది. వీటిలో పోషకాలు మెండు. వీటిని తిన్న తర్వాత వేడి నీళ్ల తాగితే మంచిది. తాటి ముంజలు పోషకాల భాండాగారం అని చెప్పవచ్చు. శరీర బరువు తగ్గుతుంది. చక్కెరను సమతుల్యంగా ఉంచుతుంది. ప్రోటీన్లు ఉంటాయి. జీర్ణ వ్యవస్థను నియంత్రిస్తుంది. ఎండ వడదెబ్బ తగలకుండా చేస్తుంది. డిహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. బిపిని నియంత్రిస్తుంది. క్యాన్సర్ కణాలను వద్ధి చేయకుండా చూస్తుంది. మొటిమలను తగ్గిస్తాయి. వికారం, వాంతులు, అమ్మవారు (చికెన్‌ఫాక్స్) వడదెబ్బ, గర్భవతుల డీహైడ్రేషన్,కడుపునొప్పి అలసటను తక్షణమే తగ్గించి శక్తిని ఇస్తుంది. జీర్ణక్రియల సమస్యలను రూపుమాకుతోంది. గర్భవతులకు వికారం వాంతులు అవటం సహజం వారు కూడా తాటి ముంజలను తినవచ్చు. షుగర్ (మధుమేహం) ఉన్న వారు కూడా వీటిని తొక్కతో తింటే మంచిది. వీటి ద్వారా తాటి బెల్లం కూడా తయారు చేస్తారు. తాటి ,ఈత చెట్లనుండి ఉదయమే పొద్దుపొడవకముందు చెట్లకు కట్టిన మట్టి పాత్రల నుండి తీసిన నీరను తాగితే శరీరానికి చలువ చేస్తుంది. తాటి చెట్టు బెరడు నుండి కాయ పండు ఆకులు అన్ని ఉపయోగిస్తారు. బెరడును అటవీ ప్రాంతాల్లో పల్లెల్లో స్తంభాలుగాను. వాసాలుగాను ఉపయోగిస్తారు. వాటి ఆకులను పైన కప్పుకు వాడుతారు. తాటి బెల్లం తయారు చేసి అమ్ముతూ ఉంటారు. ధర ఎక్కువైనా ఆ బెల్లం తినడం ఆరోగ్యానికి మంచిది.

ఆరు అరటి పండ్ల కన్నా ఒక తాటి ముంజలు మిన్న అనీ చెప్పవచ్చు. ప్రకతి ప్రసాదించిన వరంలా భావించి ప్రతి వేసవిలో కూల్ డ్రింక్స్ కన్నా తాటి ముంజలను మిన్నగా భావించి ప్రజలు వేసవిలో విరివిగా కొంటూ ఉంటారు. పట్టణాల్లో ఫుట్పాతులపై నుంచి అక్కడికక్కడే కాయల నుండి తీసి ఇవ్వడం చేత లేతగా ఉన్నటువంటి వాటిలో తీయటి నీరు ఉంటుంది. ఆ నీటిని తాగి తాటి ముంజలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. అందుకే వేసవికాలంలో లభించే తాటి ముంజలలో పోషకాలు నిండుగా ఉంటాయి. చిన్నపిల్లలు, వయోవృద్ధులు, బాలింతలు ఎక్కువగా వీటిని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. కర్నూలు నగరంలో ప్రధానంగా ఐదురోడ్ల కూడలి, ఘంటసాల సర్కిల్, సి.క్యాంప్, కొత్త బస్టాండ్, చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా తదితర ప్రాంతాల్లో రోడ్లపై ఉంచి కాయల నుండి వేరు చేసే తాటి ముంజలను అమ్ముతుంటారు. ఇక తెలంగాణ నుండి కూడా తాటి ముంజలు తాటికాయల నుండి వేరు చేసినవి తెచ్చి తోపుడుబండ్లపై పెట్టి అమ్ముతుంటారు. ఇవి డజను రూ.60, చివరికి రూ.40 కూడా అమ్ముతుంటారు. తాటికాయలనుండి తీసినవి మొదట్లో రూ.100 డజను అమ్మేవారు. తాటికాయలు ఎక్కువగా రావడంతో వారి మధ్య పోటీ ఏర్పడి 100కు 15, 18 తాటి ముంజలలను అమ్ముతున్నారు.



తాటిముంజలు



ఆర్ఎస్ రోడ్డులో తాటిముంజలు విక్రయిస్తున్న దేవనకొండ యువకులు

వేసవిలో జీవనోపాధి తాటి ముంజలు

ప్రకాష్-దేవనకొండ

తెర్నేకల్లు, కొత్తపేట, దేవనకొండ ,చించరిగుడు, కప్పట్రాల, తదితర గ్రామాల్లో ఉన్న తాటితోపుల నుండి తాటికాయలను తెచ్చి నగరంలో అమ్ముకుంటూ ఉంటాం. వేసవిలో తాటి ముంజలు మాకు జీవనాధారం. ప్రతిరోజు 1000 తాటికాయల వరకు తెచ్చి అమ్ముతుంటాను 11 సంవత్సరాలుగా వేసవిలో తాటి ముంజలను అమ్ముకుంటూ బతుకుతున్నం. ప్రతిరోజు 20 కుటుంబాలు కర్నూలు నగరానికి వచ్చి తాటి ముంజలు అమ్ముకొని పోతుంటాం. ఒక్కొక్కరికి ఆటో బాడుగలు పోను వెయ్యి రూపాయల వరకు మిగులుతుంది.

ఆహా ఏమి రుచి అనరా మైమరచి...

మాలిక్ బాషు, పాతబస్తీ కర్నూలు



వేసవిలో లభించే తాటి ముంజలు నోట్లో వేసుకుంటే కరిగిపోతాయి. ఒకటి తింటే ఇంకా నాలుగు తినాలనిపించే విధంగా ఉంటాయి. తాను ఎక్కువగా వేసవిలో తాటి ముంజలు తింటాను. ఇంటికి కూడా తీసుకు వెళ్తాను.

పోలింగ్ 7 గంటలకు మొదలవ్వాలి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అన్నిచోట్ల సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ కచ్చితంగా మొదలు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్రి ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ మొదలుపెట్టి 6.30 గంటలకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత మాక్ పోల్‌లోని ఓట్లను తొలగించి 6:45కు కంపార్టుమెంట్లలో మిషన్లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తర్వాత ఏడు గంటలకు కచ్చితంగా పోలింగ్ స్టార్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్టార్ ఆఫీసర్లు ఈరోజు రాత్రి అన్ని పోలింగ్ స్టేషన్లకు వెళ్లి పోలింగ్ స్టేషన్ ఇవిఎం ఎలా కనెక్ట్ చేయాలి, మాక్ పోల్ నిర్వహణ పై వీడియోలు చూసి రిఫ్రెష్ అయ్యేలా పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు..సెక్టార్ ఆఫీసర్లు రేపు ఉదయం ఏడు గంటలకే అన్ని పోలింగ్ స్టేషన్లకు వెళ్లి అన్ని మిషన్లు పనిచేస్తున్నాయా లేదా అని తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఒ,ఎఆర్ఒ,సెక్టార్ ఆఫీసర్లు ఏదో ఒక పోలింగ్ స్టేషన్లో మాక్ పోల్‌కు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతానికి సంబంధించిన నివేదికలను పంపాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ నిర్వహణలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అందరు ఆర్ఒలతో ఈ అంశాల మీద వివరాల అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ లో ఆర్వోలు, ఎఆర్ఒలు, నోడల్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

- డీఎస్పీ సీతారామయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి పోలీసు అధికారి భారీ భద్రతతో అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సీతారామయ్య ఆదేశించారు. ఆదివారం స్థానిక పరిమళ విద్యానికేతన్‌లో ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా భద్రత కోసం పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని 237 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై విధుల నిర్వహణకు పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ గుర్తింపు కార్డులను చూసి లోపలికి పంపించాలని, సెల్ ఫోన్లను అనుమతించరాదని సూచించారు. ఏజెంట్లకు కూడా పాసులు ఉన్న వారికి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు లోపలకు అనుమతి ఉన్నా ప్రశాంతతకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

శ్రీమఠంలో బుల్లితెర నటుడు రాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని బుల్లితెర నటుడు యశ్వంత్ గౌడ్ (రాజు) కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. యశ్వంత్ గౌడ్ 'జీ' తెలుగు ఛానెల్‌లో రాత్రి 9.30 గంటలకు వచ్చే 'అమ్మాయి గారు సీనియల్'లో రాజుగా నటించారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠంలో నిర్వహించే భోజన శాలలో ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా బుల్లితెర నటుడు రాజు అభిమానులతో ఫొటోలకు, సెల్ఫీలకు పోజులిచ్చారు.



ఆలయ ప్రాంగణంలో ఉన్న రాజు



ఓటరు హెల్ప్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ఓటరుకు సమాచారం అందించే ఓటరు హెల్ప్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. ఓటరు స్లిప్పులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రం పేరు, నెంబర్, సీరియల్ నెంబర్ తదితర విలువైన సమాచారాన్ని ఓటరు హెల్ప్‌లైన్ ద్వారా పొందవచ్చని తెలిపారు. పోలింగ్ రోజు వర్ష సూచన ఉన్నందున త్వరగా ఓటు వినియోగించుకోవాలన్నారు.

నా ఓటు నా ఇష్టం...

నీతికి వేయరా నీ ఓటు
అవినీతికి వేస్తే ఓటు
ప్రతి గుండెకు వేస్తారు పోటు
నీతికి తొలి మెట్టురా నీ ఓటు
ప్రజల బంధువయ్యే వారికెయ్యరా నీ ఓటు
మన జన్మహక్కురా ఓటు
ప్రజా సైన్యమై నడిచే వారికెయ్యరా నీ ఓటు
ఐదేళ్ల అన్నం మెతుకురా మన ఓటు
అది అవినీతికి వేస్తే మనకే లోటు
నీతికి న్యాయం చేసే నీ ఓటు
అవినీతి చచ్చేటట్టు వేయరా నీ ఓటు.



మహమ్మద్ గౌస్,
ఆలూరు గ్రామం,
ఆలూరు మండలం.

నేడే సమరం

మొదటి పేజీ తరువాయి...

4 కంపెనీల ఒడిస్సా బలగాలను, ఒక కంపెనీ ఎపి ఎస్‌ఎపి బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో 8.3 కంపెనీల సిఎపిఎఫ్ బలగాలను, 457 మంది సివిల్ పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

నంద్యాల జిల్లాలో 1,711 పోలింగ్ కేంద్రాలు

సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలలోని రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1,711 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 13 లక్షల 89 వేల 307 మంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు కవర్ అయ్యేలా షామియానాలు, మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 10,226 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారని, అన్ని పోలింగ్ కేంద్రాలలో వికలాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జిల్లాలో 16,808 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. జిల్లాలోని 1,711 పోలింగ్ కేంద్రాలకు గానూ 1,350 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు పరిశీలిస్తారని చెప్పారు. జిల్లాలో సమస్యాత్మక 455 పోలింగ్ స్టేషన్‌ల్లో లైవ్ టెలిక్యాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆళ్లగడ్డలో 295, శ్రీశైలం 251, పాణ్యం (పార్ట్) 85, నంద్యాల 286, బనగానపల్లి 277, డోన్ 291 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. పోలింగ్ అనంతరం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కాలేజీ, ఆళ్లగడ్డ, బనగానపల్లి, నంద్యాల నియోజకవర్గాలకు సంబంధించి శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ, డోన్ నియోజకవర్గానికి సంబంధించి శాంతిరాం ఫార్మసీ కాలేజీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లో స్వాధీనం చేసుకుని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరుస్తామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.7.97 కోట్ల విలువైన వస్తువులు, నగదును సీజ్ చేశామన్నారు. అతి సున్నితమైన 403 పోలింగ్ కేంద్రాల్లో 330 మంది మైక్రో అబ్జర్వర్‌లను నియమించి ప్రతి సన్నివేశాన్ని చిత్రీకరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ అధికారులు, సిబ్బందిని తరలించడానికి 224 ఆర్టీసీ బస్సులు, 72 ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసి పోలింగ్ సామాగ్రిని సిబ్బందిని తరలించామని చెప్పారు. పోలింగ్ సమయంలో రెచ్చగొట్టడం, భయభ్రాంతులకు గురి చేస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

3,446 మందితో పటిష్ట బందోబస్తు

సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌పి కె.రఘువీర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోకి ప్రవేశించు అన్నీ మార్గాలలో మరియు సరిహద్దుల్లోని 10 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని 02 అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లు ,08 అంతర్ జిల్లా చెక్పోస్టుల ద్వారా అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. జిల్లాలో చాలా పగడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేయడం జరుగుతోందన్నారు. రాత్రిపూట తనిఖీలను,గస్తీని పెంచామని, ర్యాండమ్ గా తనిఖీలు జరుగుతుంటాయన్నారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరూ గుంపులుగా ఉండరాదన్నారు. ఇతరలెవరైనా లోపలికి ప్రవేశిస్తే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల బందోబస్తు విధులలో భాగంగా ఒక ఎఎస్‌పి, ఆగురుగు డిఎస్‌పిలు, 40 మంది సిఐలు, 68 మంది ఎస్‌ఐలు, 318 మంది ఎఎస్‌ఐలు, 13 కంపెనీల సాయుధ బలగాలతో మొత్తం సుమారు 3446 మందిని నియమించినట్లు తెలిపారు.

నంద్యాల పోలీసులకు

'అల్లు అర్జున్' ఎఫెక్ట్

మొదటి పేజీ తరువాయి...

రఘువీర్ రెడ్డితో పాటు ఎస్డీపీవో రవీంద్రనాథ్ రెడ్డి, సీఐ రాజారెడ్డిలపై శాఖ పరమైన విచారణ జరిపించాలని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర డిజిపికి ఉత్తర్వులు జారీ చేసింది. అల్లు అర్జున్, నంద్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డి గత 15 ఏళ్లుగా స్నేహితులు. స్నేహితుడికి ఎన్నికల్లో మద్దతు పలికేందుకు అల్లు అర్జున్ సతీసమేతంగా శనివారం నాడు నంద్యాల వచ్చారు. నంద్యాల శివారు ప్రాంతంలో బన్నీకి ఘనస్వాగతం పలికిన వైసిపి శ్రేణులు భారీ సంఖ్యలో కార్లు, బైక్‌లతో ర్యాలీ చేపట్టాయి. అయితే, అల్లు అర్జున్ పర్యటనకు ముందస్తు అనుమతులేవీ లేకపోయినా పోలీసులు భారీ బందోబస్తు అందించారంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలోనే, ఈసీ తీవ్రస్థాయిలో స్పందించింది.

నీటి కోసం తిప్పలు...

మొదటి పేజీ తరువాయి...

హామీ ఇచ్చే పార్టీలకే ఓటు వేస్తామని ఆ గ్రామ మహిళలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నీటి కోసం అవస్థలు

- దస్తగిరమ్మ

తాగునీటి సరఫరా కుళాయిలకు సక్రమంగా లేకపోవడంతో నీటి కోసం అవస్థలు పడుతున్నాం. గత కొన్ని సంవత్సరాల నుంచి పాలకులు మారినప్పటికీ నీటి సమస్య మాత్రం తీర్చడం లేదు. నీరు వచ్చే కుళాయిల వద్ద తాగునీటి కోసం అవస్థలు పడుతున్నాం.



నీటి సమస్యను తీర్చాలి

- లక్ష్మమ్మ, గ్రామస్తులు

గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులు, పాలకులు పరిష్కరించాలి. గత అనేక ఏళ్లుగా పాలకులు మారుతున్నప్పటికీ తాగునీటి సమస్యను మాత్రం పరిష్కరించడం లేదు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో సమస్య తీరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే పార్టీకి మద్దతు ఇస్తాం.





బరిలో 278 మంది

- పార్లమెంట్ స్థానాలకు 50 మంది - అసెంబ్లీ స్థానాలకు 228 మంది




ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల బరిలో 278 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది అభ్యర్థులు, 14 అసెంబ్లీ స్థానాలకు 228 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 278 మంది ఎన్నికల బరిలో నిలిచారు. రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది, 14 అసెంబ్లీ స్థానాలకు 228 మంది పోటీ పడుతున్నారు. అత్యధికంగా నంద్యాల పార్లమెంటుకు 31 మంది పోటీ పడుతుండగా అత్యల్పంగా మంత్రాలయం అసెంబ్లీకి ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. కర్నూలు జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 107 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్‌కు 19 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 88 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఇండియా వేదిక అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆరు స్థానాల్లో కాంగ్రెస్ తరపున, ఒక స్థానంలో సిపిఐ తరపున ఇండియా వేదిక అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నంద్యాల జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో 171 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి 31 మంది పోటీ పడుతుండగా, ఏడు అసెంబ్లీ స్థానాలకు 140 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇండియా వేదిక తరపున ఆరు స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సిపిఎం అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి 19 మంది, కర్నూలు అసెంబ్లీకి 25 మంది, పాణ్యం అసెంబ్లీకి 14 మంది, కోడుమూరు అసెంబ్లీకి 14, ఎమ్మిగనూరు అసెంబ్లీకి 10, మంత్రాలయం అసెంబ్లీకి 8, ఆదోని అసెంబ్లీకి 10, ఆలూరు అసెంబ్లీకి 12, పత్తికొండ అసెంబ్లీకి 9 మంది బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంటు స్థానానికి 31 మంది, నంద్యాల అసెంబ్లీ 28, ఆళ్లగడ్డ అసెంబ్లీకి 18, డోన్ అసెంబ్లీకి 16, బనగానపల్లె అసెంబ్లీకి 28, నందికొట్కూరు అసెంబ్లీకి 18, శ్రీశైలం అసెంబ్లీకి 18 మంది పోటీలో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించే గెలుపుగుర్రాలు ఎవరనే ఉత్కంఠ నెలకొంది.

కర్నూలు ఎంపీ అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ
బస్తిపాటి నాగరాజు	టిడిపి
ఎం లక్ష్మినారాయణ	బిఎస్‌పి
పిజి రాంపుల్లయ్య యాదవ్	కాంగ్రెస్
బివై రామయ్య	వైసిపి
అబ్దుల్ సత్తార్	అన్నా వైఎస్ఆర్
ఎస్ అమృత్ కుమార్	లిబరేషన్ కాంగ్రెస్
జహంగీర్ అహ్మద్	ఎస్‌డిపిఐ
టి రాజబాబు	ఆల్ పీపుల్స్
మల్లెపోగు నాగన్న	ఎస్‌యుసిఐ
వాల్మీకి అర్జున్	బిసివై
సుంకర శ్రీధర్	జై భారత్
వడ్డే ఉరుకుందు	స్వతంత్ర
దేవరపోగు మద్దిలేటి	స్వతంత్ర
పగడాల కొండన్న	స్వతంత్ర
ఆర్ ప్రకాష్ రెడ్డి	స్వతంత్ర
టి బీచుపల్లి	స్వతంత్ర
బోయ సురేష్	స్వతంత్ర
ఆర్ ప్రవీణ్ కుమార్	స్వతంత్ర
ఆర్ విజయ భాస్కర్	స్వతంత్ర



నంద్యాల ఎంపీ అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ
ఎ చిన్న మౌలాలి	బిఎస్‌పి
పోచా బ్రహ్మానందరెడ్డి	వైసిపి
బైరెడ్డి శబరి	టిడిపి
జె లక్ష్మినరసింహ యాదవ్	కాంగ్రెస్
ఉప్పు సుబ్బరాయుడు	జెసివిఐవి
కె రామకృష్ణారెడ్డి	ఎన్ఎన్‌పి
గాజుల శాలిమియా	అన్న వైఎస్ఆర్
గోగుల సుగుణమ్మ	జై మహాభారత్
వి చాందినీ రెడ్డి	లిబరేషన్ కాంగ్రెస్
ఎస్ పాండు రంగ యాదవ్	ఎస్‌పి
భూమా వీరభద్రారెడ్డి	నవరంగ్ కాంగ్రెస్
వై గోవర్ధన్ రెడ్డి	ఎఐఎఫ్‌బి
హఫీజ్ అతాఉల్లా ఖాన్	ఎస్‌డిపిఐ
ఇ అనిల్ కుమార్	స్వతంత్ర
కె రాముడు	స్వతంత్ర
కె పెద్దకంబగిరి స్వామి	స్వతంత్ర
జి వెంకట రమణయ్య	స్వతంత్ర
పి గురువయ్య	స్వతంత్ర
డి స్వామి నాయక్	స్వతంత్ర
నాగేశ్వరరావు	స్వతంత్ర
ఐవి పక్కీర్ రెడ్డి	స్వతంత్ర
బలిజ శివ కుమార్	స్వతంత్ర
బి మహేశ్వరరెడ్డి	స్వతంత్ర
బి శ్రీనివాసులు	స్వతంత్ర
కె బ్రహ్మానందరెడ్డి	స్వతంత్ర
వి మధుసూదనరెడ్డి	స్వతంత్ర
సిహెచ్‌పి మల్లేశ్వరుడు	స్వతంత్ర
యుపి మునిరెడ్డి	స్వతంత్ర
బిసి రామనాథరెడ్డి	స్వతంత్ర
విజయ భాస్కర్ ఆర్	స్వతంత్ర
సి సురేంద్రనాథ రెడ్డి	స్వతంత్ర

ప్రధాన పార్టీల అసెంబ్లీ అభ్యర్థులు

ఆదోని	బిజెపి	డాక్టర్ పార్థసారధి
	వైసిపి	వై.సాయి ప్రసాద్ రెడ్డి
	కాంగ్రెస్	రమేష్ యాదవ్
ఆలూరు	టిడిపి	బి.వీరభద్రగౌడ్
	వైసిపి	బుసినే విరూపాక్షి
	కాంగ్రెస్	అరకట్ల నవీన్ కిషోర్
మంత్రాలయం	టిడిపి	ఎన్.రాఘువేంద్రరెడ్డి
	వైసిపి	వై.బాలనాగిరెడ్డి
	కాంగ్రెస్	మురళీకృష్ణరాజు
ఎమ్మిగనూరు	టిడిపి	బివి జయనాగేశ్వరరెడ్డి
	వైసిపి	బుట్టా రేణుక
	కాంగ్రెస్	ఖాసీం వలీ
కోడుమూరు	టిడిపి	బొగ్గుల దస్తగిరి
	వైసిపి	ఆదిమూలపు సతీష్
	కాంగ్రెస్	పరిగెల మురళీకృష్ణ
కర్నూలు	టిడిపి	టిజి భరత్
	వైసిపి	ఎఎండి ఇంతియాజ్
	కాంగ్రెస్	జిలానీబాషా
పత్తికొండ	టిడిపి	కెఇ శ్యాం కుమార్
	వైసిపి	కంగాటి శ్రీదేవి
	సిపిఐ	పి.రామచంద్రయ్య
పాణ్యం	టిడిపి	గౌరు చరిత
	వైసిపి	కాటసాని రాంభూపాల్ రెడ్డి
	సిపిఎం	డి.గౌస్ దేశాయ్
ఆళ్లగడ్డ	టిడిపి	భూమా అఖిలప్రియ
	వైసిపి	గంగుల బ్రిజేంద్రారెడ్డి
	కాంగ్రెస్	బి.హుసేన్ బాషా
నంద్యాల	టిడిపి	ఎన్ఎండి ఫరూక్
	వైసిపి	శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి
	కాంగ్రెస్	గోకుల్ కృష్ణారెడ్డి
బనగానపల్లె	టిడిపి	బిసి.జనార్ధన్ రెడ్డి
	వైసిపి	కాటసాని రామిరెడ్డి
	కాంగ్రెస్	గూటం పుల్లయ్య
శ్రీశైలం	టిడిపి	బుడ్డా రాజశేఖర్ రెడ్డి
	వైసిపి	శిల్పా చక్రపాణి రెడ్డి
	కాంగ్రెస్	సయ్యద్ ఇస్మాయిల్
నందికొట్కూరు	టిడిపి	గిత్త జయసూర్య
	వైసిపి	దారా సుధీర్
	కాంగ్రెస్	తోగూరు ఆర్థర్
డోన్	టిడిపి	కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి
	వైసిపి	బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
	కాంగ్రెస్	మద్దిలేటి స్వామి

మహిళా ఓటర్లే అధికం



- ఉమ్మడి జిల్లాలో 33,86,885 మంది ఓటర్లు - 574 మంది థర్డ్ జెండర్ ఓటర్లు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33,86,885 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 16,68,310, మహిళా ఓటర్లు 17,18,001 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 574 మంది ఉన్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే పురుష ఓటర్ల కంటే 49,691 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు...

కర్నూలు జిల్లాలో ఇలా..

జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 20,14,7954 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 9,94,885 మంది ఉండగా మహిళా ఓటర్లు 10,19,597 మంది ఉన్నారు.

ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 312 మంది ఉన్నారు. అందులో 24,712 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

నంద్యాల జిల్లాలో ఇలా..

నంద్యాల జిల్లాలో ఇలా..

జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 13,72,091 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 6,73,425 మంది ఉండగా, మహిళా ఓటర్లు 6,98,404 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 262 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 24,979 మంది అధికంగా ఉన్నారు.

కర్నూలు జిల్లాలోని నియోజకవర్గాల వారీగా..

కర్నూలు నియోజకవర్గంలో మొత్తం 2,70,942 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,31,150 మంది, మహిళా ఓటర్లు 1,39,760 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 32 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే 8,610 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

పాణ్యం నియోజకవర్గంలో 3,22,494 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,57,113 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,65,306 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 75 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే 8,193 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

పత్తికొండ నియోజక వర్గంలో 2,19,639 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,09,673 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,09,943 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 23 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే 270 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

కోడుమూరు ఎస్సీ నియోజక వర్గంలో మొత్తం 2,41,767 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,21,050 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,20,703 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 14 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు 347 మంది అధికంగా ఉన్నారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,43,067 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,19,769 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,23,253 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 45 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే 3,484 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 2,05,429 మంది ఓటర్లున్నారు. అందులో పురుషులు 1,00,732 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,04,677 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 20 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 3,945 మంది అధికంగా ఉన్నారు.

ఆదోని నియోజకవర్గంలో మొత్తం 2,57,529 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,27,798 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,29,682 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 49 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1,884 మంది అధికంగా ఉన్నారు.

ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 2,53,927 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,27,600 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,26,273 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 54 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు 1,327 మంది అధికంగా ఉన్నారు.

నంద్యాల జిల్లాలోని నియోజకవర్గాల వారీగా..

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2,30,914 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,14,311 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,16,589 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 14 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 2,278 మంది అధికంగా ఉన్నారు.

శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,93,962 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 94,910 మంది ఉండగా మహిళా ఓటర్లు 99,009 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 43 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 4,099 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గంలో మొత్తం 2,16,559 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు1,06,125 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,10,417 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 17 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 4,292 మంది అధికంగా ఉన్నారు.

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,67,645 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,30,278 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,37,273 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 94 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 6,995 మంది అధికంగా ఉన్నారు.

బనగానపల్లె నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,38,900 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 1,17,344 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,21,531 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 4,187 మంది అధికంగా ఉన్నారు.

డోన్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,24,111 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 1,10,457 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,13,585 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 69 మంది ఉన్నారు.

ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 3,128 మంది అధికంగా ఉన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమతంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బనగానపల్లె/ఆళ్లగడ్డ

ఎన్నికల విధులలో అప్రమతంగా ఉండాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గాలలో ఎన్నికల బందోబస్తుకు వచ్చిన సిబ్బందితో ఎస్‌పి సమావేశం నిర్వహించారు. ఆయా నియోజకవర్గాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ జరుగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లతో పాటుగా వృద్ధులకు, బాలింతలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించాలన్నారు. పోలింగ్ బూత్‌ల దగ్గర ఓటర్లు, ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బారికేడింగ్ ఉండేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరూ గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలతో సంబంధం లేని వ్యక్తులను పోలింగ్ బూత్‌లలోకి అనుమతించ వద్దన్నారు. జిల్లాలోని అన్ని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లకు సిఆర్‌పిఎఫ్ బలగాలను కేటాయించామని, ఈ ఎన్నికలకు 13 కంపెనీల కేంద్ర బలగాల సిబ్బంది వచ్చారని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికల ప్రక్రియను అంతా సిసి కెమెరాలతోను, సమస్యాత్మక ప్రాంతాలు డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలతో చిత్రీకరణ చేయాలని తెలిపారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వీడియో చిత్రీకరణ చేయాలని, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిభంధనలు అనుసరించి విధులు నిర్వహించాలని, కేటాయించిన చోట తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధులలో అలసత్వం వహిస్తే తక్షణం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, ఆళ్లగడ్డ డిఎస్‌పి షర్ఫుద్దీన్, బనగానపల్లె టౌన్ సీఐ గంటా సుబ్బారావు, రూరల్ సీఐ తిమ్మారెడ్డి, ఆళ్లగడ్డ సిఐలు రమేష్ బాబు హనుమంతు నాయక్, సిఆర్‌పిఎఫ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌పి రఘువీర్ రెడ్డి

ఎపిక్ కార్డు లేకపోయినా ఓటు వేయవచ్చు

- 13 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి చూపించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సాధారణ సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా పోలింగ్ రోజు ఎపిక్ కార్డు లేని ఓటర్లు 13 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు కార్డులలో 1. ఓటరు గుర్తింపు కార్డు, 2 .ఆధార్ కార్డు, 3.జాబ్ కార్డు, 4.బ్యాంక్ పాస్ పుస్తకం, 5.హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డ్, 6.డ్రైవింగ్ లైసెన్స్, 7.పాన్ కార్డు, 8.కార్మిక శాఖ వారి స్మార్ట్ కార్డు, 9.పాస్పోర్ట్, 10.ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, 11.సర్వీస్ ఐడి కార్డు, 12.అధికారిక గుర్తింపు కార్డు, 13.యూనిక్ డిసిబిలిటీ ఐడి తదితరు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని తెలిపారు. పోలింగ్ బూత్‌లోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ బడవని పేర్కొన్నారు.

ఓటర్లకు ప్రలోభాలు

- విచ్చలవిడిగా ఓటర్లకు నగదు పంపిణీ
- నిద్రావస్థలో ఎన్నికల నిఘా విభాగం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో విచ్చలవిడిగా ఓటర్లను ప్రధాన పార్టీ అభ్యర్థులు ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం ఘట్టం శనివారం ముగియడంతో ఆదివారం నుండి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు అభ్యర్థులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. నగదును ఎర చూపుతూ ఒక్కో ఓటర్‌కు 2 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నారు. నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో బహిరంగంగా వైసిపి, టిడిపి అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి విచ్చలవిడిగా నగదు పంపిణీ చేస్తున్నా ఎన్నికల నిఘా విభాగం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఆలోచించే శక్తి కూడా లేకుండా ప్రధాన పార్టీలు డబ్బుతో ఓటర్లను కొనేస్తున్నారు. రెండు రోజులపాటు గస్తీల్లో నగదు పంపిణీ జరగకుండా నిఘా పెట్టాల్సిన పోలీసు, ఎన్నికల అధికారులు అటువైపు తొంగి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 6 నియోజకవర్గాలలో 13 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నాయి. ఒక్కో నియోజకవర్గానికి అభ్యర్థులు ఒక పార్టీ తరపున రూ.40 నుండి రూ.50 కోట్ల వరకు నగదు పంపిణీ చేస్తున్నారు. వైసిపికి చెందిన అభ్యర్థులు రూ.2 వేల చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. అదే బాటలో టిడిపి అభ్యర్థులు కూడా నగదు పంపిణీ చేసి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.



విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గ్రంథాలయ అధికారిని మద్దమ్మ

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - పగిడ్యాల

మండల కేంద్రం పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా మద్దమ్మ మాట్లాడారు. విద్యార్థులకు విజ్ఞానం పెంపొందించే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. విద్యార్థులను ప్రతిరోజూ గ్రంథాలయానికి పంపించి పుస్తకాలు చదివే విధంగా అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలోని పుస్తకాలను, వార్తాపత్రికలను చదవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో పంచ తంత్రం కథలను చదివించి వాటి తాత్పర్యం వివరించారు. అనంతరం క్యారమ్స్, స్కిప్పింగ్, క్రికెట్ ఆటలు ఆడించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్న కంబలూరు మెట్ట దగ్గర రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు ఆదివారం రుద్రవరం గ్రామానికి చెందిన యువకుడు చైతన్య భాస్కర్ మోటార్ సైకిల్‌పై చిన్నకంబలూరు వైపు వెళ్తుండగా ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తులు మరో మోటార్ సైకిల్‌పై వస్తూ ఢీకొట్టారు. దీంతో భాస్కర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రుద్రవరం 108 వాహనం సిబ్బంది సంఘటన చేరుకుని గాయపడిన అతన్ని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన యువకుడిని 108లో తరలిస్తున్న దృశ్యం

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని గాంధీ నగర్ లో డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం చేపట్టిన పనుల్లో తాగునీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. గత కొన్ని రోజుల క్రితం మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. ఆ నిర్మాణ పనులలో మున్సిపల్ నీటి పైపులైన్ దెబ్బతినడంతో నీళ్లు రావడం లేదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు పెట్టి ప్రైవేట్ నీటి ట్యాంకర్లను తెప్పించుకోవలసిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని తెలిపారు.



గాంధీ నగర్ లో కాలువలు తీసిన దృశ్యం

పేరుకుపోయిన చెత్తాచెదారం

- బనగానపల్లెలో పడకేసిన పారిశుధ్యం
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తాచెదారాన్ని తొలగించకపోవడంతో వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. చెత్తాచెదారం నుండి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే గ్రామపంచాయతీ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని కొండపేట అమ్మవారి శాలకు వెళ్లే రహదారిలో పారిశుధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో పేరుకుపోయి వీధి అంతా దుర్వాసన వెదజల్లుతుంది. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్, క్లీన్ అండ్ గ్రీన్ లాంటి పథకాలను ప్రారంభించినా అధికారుల నిర్లక్ష్యంతో అది అమలు కావడం లేదు. రెండు మూడు నెలల నుండి గ్రామపంచాయతీ అధికారులు సిబ్బందితో కాలువలను శుభ్రం చేయించకపోవడం, చెత్తాచెదారాన్ని తొలగించక పోవడంతో పట్టణంలో పారిశుధ్యం పడకేసింది. అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



కొండ పేటలో పేరుకుపోయిన చెత్త చెదారం

ఎన్నికలకు సర్వం సిద్ధం

- పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది



బనగానపల్లెలో ఎన్నికల సామాగ్రితో పోలి కేంద్రాలకు తరలి వెళ్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలో నేడు జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి ఈవీఎంలను అధికారులు అందజేశారు. ఇక్కడ నుండి నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో సిబ్బంది తరలి వెళ్లారు. నియోజకవర్గంలో 2,41, 779 ఓట్లకు 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. 1662 మంది సిబ్బంది, 60 మంది మైక్రో అబ్జర్వర్స్, 58 మంది ఫోటోగ్రాఫర్లు, 28 రూట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 75 బస్సుల్లో సిబ్బంది తరలి వెళ్లారు. 140 సంశాత్మక పోలింగ్ కేంద్రాలు, 70 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో కేంద్ర బలగాలతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 80 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సర్వం సిద్ధం : ఎఇఆర్ఒ

పాములపాడు : నేడు జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు పాములపాడు ఏఈఆర్ఓ వెంకటరమణ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలంలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు వచ్చిన వారికి నీడ ఏర్పాటు, తాగునీరు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాములపాడు మండలంలో మొత్తం 34,084 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు16,777, స్త్రీలు17,305, ఇతరులు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి : ఎంపిడిఒ

కొత్తపల్లి : నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో జవహర్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో 37 పోలింగ్ కేంద్రాలకు గాను 37 మంది బిఎల్వోలు ఉన్నారని, ఇప్పటికే బీఎల్‌ఓలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం తాగునీరు, నీడ కోసం శామియానాలు ఏర్పాటు చేశామన్నారు. వికలాంగుల కోసం 19 వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు వస్తున్న అధికారుల కోసం ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. సమాసాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోలింగ్ సామాగ్రితో కేంద్రాలకు సిబ్బంది

ఆత్మకూర్ : శ్రీశైలం నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని స్థానిక డి పాల్ హైస్కూల్ నందు పోలింగ్ బూతుల వారీగా ఎలక్షన్ సిబ్బంది సరిచూసుకొని వాటిని తమకు కేటాయించిన వాహనాల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. నియోజవర్గంలో మొత్తం 94 మంది సిబ్బంది ఈ ఎన్నికలలో ప్రక్రియలో పాల్గొననున్నారు. సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లేందుకు 59 వాహనాలను ఏర్పాటు చేశారు. 23 మంది సెక్షన్ ఆఫీసర్లు, 30 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. **నందికొట్కూరు టౌన్ :** నంది కొట్కూరు నియెజకవర్గంలోని నంది కొట్కూరు, జూపాడుబంగ్లా పాములపాడు, కొత్తపల్లి, పాగిడ్యాల, మిడుతూరు మండలాల్లోని 251 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల డిటి కిషోర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 1619 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 38 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.



ఆత్మకూరులో ఎన్నికల సామాగ్రిని సరి చూసుకుంటున్న సిబ్బంది



కొత్తపల్లి : పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది



పాములపాడు : సిద్ధం చేసిన పోలింగ్ కేంద్రాలు

నిఘా ఏమైనట్లు..?

- ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ
- యాప్‌ల ద్వారా పేమెంట్స్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎవరిని కదిపినా అందరినోటా ఒకటే మాట.. ఓటు.. నోటు. ఎన్నికల నియమావళికి విరుద్ధమన్నా, నగదు పంపిణీపై నిఘా నేత్రం ఉందని హెచ్చరించినా ఇదేది ఓటర్లకు నగదు పంపిణీని అడ్డుకోలేక పోయింది. 48 గంటలు ముందుగానే నోట్ల కట్టలు చేరాల్సిన చోటుకు చేరాయి. ఓటరు స్లిప్పులు అందిస్తున్నామనే నెపంతో పగలు, రాత్రి తేడా లేకుండా ఇంట్లో ఎంత మంది ఉన్నారనేది ఓట్లు లెక్కేసి మరి నోట్లు అందించారు.

అధికార, ప్రతిపక్ష పార్టీలు కొన్ని చోట్ల పక్కా ప్రణాళికతో, ఇంకొన్ని చోట్ల బరితెగించి డబ్బుల పంపిణీలో చెలరేగిపోయాయి. నియోజకవర్గంలో రూ.30 కోట్లు తగ్గకుండా నగదు పంపిణీ జరిగినట్లు సమాచారం. మరోవైపు పంతాలు, స్థానిక నేతల అలకలు తోడయ్యాయి. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయమే లక్ష్యంగా సర్వశక్తులు ఒడ్డుతున్నారు.



ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు డబ్బు పంపిణీకి పూనుకున్నారు. ఎన్నికల అధికారులకు దొరకకుండా డబ్బు పంపిణీ కోసం ఎక్కువగా పే యాప్‌లను ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈసారి డబ్బు పంపిణీ చేస్తూ ప్రత్యక్షంగా పట్టుబడిన వారి ఉదంతాలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయని పోలీసు వర్గాలే పేర్కొంటున్నాయి.

యాప్‌ల ద్వారా పేమెంట్స్

డబ్బుల పంపిణీలో పార్టీల అభ్యర్థులు పేమెంట్ యాప్‌లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఒక్కో అభ్యర్థికి మినిమం 50 మంది అనుచరులుంటారని అందరికీ తెలిసిందే. వీరిలో చాలామంది ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వేర్వేరు పేర్ల మీద 20 నుంచి 30 సిమ్ కార్డులు సమకూర్చుకున్నట్లు తెలిసింది. వారివారి పేర్లతో వివిధ బ్యాంకుల్లో అకౌంట్లు తెరిచి డిపాజిట్లు కూడా చేసినట్లు సమాచారం. ఈ అకౌంట్ల నుంచే పోలింగ్ బూత్ స్థాయిలో ఉండే తమ కార్యకర్తలకు పేయాప్ ద్వారా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. చాలా బ్యాంకులు రోజూ లావాదేవీలు జరపడానికి రూ.25 వేల వరకు అనుమతి ఇస్తున్నాయి. కరెంట్ ఖాతాలకు కొన్ని బ్యాంకులు రూ.లక్ష వరకు అనుమతి ఇస్తున్నాయి. ఈ విధంగా ఖాతాల్లోకి వచ్చి చేరుతున్న డబ్బును యాప్‌ల ద్వారా ఓటర్ల ఖాతాల్లోకి వేస్తున్నట్లు తెలిసింది. దీనిపై పోలీసు వర్గాలతో మాట్లాడగా పే యాప్‌లు అందుబాటులోకి వచ్చాక డబ్బు పంపిణీ సులువైందని చెప్పారు. రూ.20-25 వేల వరకు జరిగే లావాదేవీలపై పెద్దగా ఎవరి దృష్టి ఉండదని పేర్కొన్నారు. ఇదే అభ్యర్థులకు కలిసి వస్తోందని తెలిపారు.

రూ.50 వేలు దాటకుండా

కార్యకర్తల చేతికి నగదు ఇస్తున్నా ఆ మొత్తం రూ.50 వేలు దాటకుండా అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రూ.50 వేలకు మించితే అధికారులు సీజ్ చేసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రూ.40-45 వేలు అభ్యర్థులు తమ అస్మదీయులకు ఇచ్చి పంపిణీ చేయిస్తున్నట్లు తెలిసింది. ఇలా తీసుకెళ్తున్న నగదును కార్యకర్తలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి డబ్బు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం.

నిఘా ఏమైపోయినట్లు..?

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి రూ.50 వేలకు ఒక్క రూపాయి అదనంగా ఉన్నా ఆంక్షల పేరిట అధికారులు సీజ్ చేశారు. పోలింగ్‌కు వారం ముందు నుంచి పోలింగ్ జరిగే ముందు రోజు వరకు ఓటర్లను మభ్యపెట్టేలా ప్రత్యేక టీములుగా ఏర్పడి నగదు పంపిణీ చేస్తున్నారు. దీనికి తోడు ఒక పార్టీ పంపిణీపై మరో పార్టీ నిఘా పెట్టింది. 'మీరు ఫిర్యాదు చేస్తే మేము కూడా సిద్ధమ'ంటూ బెదిరించి మరీ పంపిణీ తతంగానికి దిగారు. నియోజకవర్గంలో ఈ తరహా వాతావరణం ఎక్కువగా బయట పడింది. ఆదోని నియోజకవర్గంలో పంపిణీకి ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, తీసుకోవడానికి ఓటర్లు పోటీ పడడం ఈసారి విశేషం. ఇంత జరుగుతున్నా నిఘా వర్గాల కంటికి కనిపించడం లేదా అనే ప్రశ్న ఉంది.

ఉద్యోగుల ఇబ్బందులు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఉదయాన్నే పోలింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది హాజరయ్యారు. వారికి కావాల్సిన సామగ్రిని అందజేశారు. శిబిరంలో సదుపాయాలు లేక ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉక్కపోతతో మహిళలు నానా అవస్థలు పడ్డారు. కూలర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అలాంటి సదుపాయాలు లేకపోవడంతో పుస్తకాలు, బట్టలతో విసురుకుంటూ ఉపశమనం పొందే ప్రయత్నం చేశారు.

శిబిరాన్ని తనిఖీ చేసిన అబ్జర్వర్

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ పనులను ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ, ఆదోని పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల (ఎన్నికల అబ్జర్వర్) సాధారణ ఎన్నికల పరిశీలకులు మిర్ తారిఖ్ అలీ ఆదివారం పరిశీలించి పలు సూచనలు చేశారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్, వీల్ చైర్స్, మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, షామియానా ఏర్పాటు చేశామన్నారు.



సామగ్రితో వెళ్తున్న పోలింగ్ అధికారులు

మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని డివిజన్ పరిధిలోని కౌతాళం మండలం గోతులదొడ్డి, ఉప్పరహాల్ గ్రామాల్లో ఆదివారం దాడులు నిర్వహించి అక్రమంగా సరఫరా చేస్తున్న ఎన్‌డిపిఎల్ లిక్కర్‌ను పట్టుకున్నట్లు సెబ్ సిఐ విన్నీలత, ఎస్ఐ ఇస్మాయిల్ తెలిపారు. ఘటనలో ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, 18 బాక్సులు 1728 టెట్రా ప్యాకెట్లతోపాటు 20 లీటర్ల నాటుసారా పట్టుకొని ఐదుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.



మద్యాన్ని చూపుతున్న పోలీసులు

ఎన్నికల సామగ్రితో తరలిన సిబ్బంది

ప్రజాశక్తి - మంత్రాలయం

జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ బాధ్యతలో భాగంగా ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఎన్నికల సామగ్రిని అప్పగించి ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ తెలిపారు. ఆదివారం స్థానిక పరిమళ పాఠశాలలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు మధ్య భద్రపరచిన ఈవిఎంలు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లు, ఇతర సామగ్రిని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు శ్రీధర్ మూర్తి, మురళీ, అలెగ్జాండర్ ప్రతి పోలింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు అప్పగించి నియోజకవర్గంలోని 237 పోలింగ్ కేంద్రాలకు 70 బస్సుల ద్వారా తరలించినట్లు తెలిపారు. సుమారు 1500 మంది ఎన్నికల సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం నుంచి ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా ఏర్పాట్లు చేసి భోజన వసతితో పాటు తాగునీటి సదుపాయం, ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేసి తగిన సూచనలతో సహాయకులను ఏర్పాటు చేసి ప్రిసైడింగ్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. ఉదయం 5.30 గంటలకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.



పరిశీలిస్తున్న ఆర్‌ఒ మురళీ

గోనెగండ్ల : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలతో పాటు ఓటర్లు ఓటు వేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తహశీల్దార్ పార్వతి, ఎంపిడిఒ సోనీబాయి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడారు. మండలంలో 29,510 మంది పురుషులు, 29,354 మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్‌జెండర్ ఓట్లతో కలుపుకుని మొత్తం 58,866 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈవిఎం యంత్రాలు, అవసరమైన విద్యుత్, ట్యూబ్ లైట్లతో పాటు తాగునీరు, షామియానా, సహాయ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నామని చెప్పారు. ఓటు వేయడానికి వచ్చేవారు ఓటరు స్లిప్పుతో పాటు ఓటరు ఐడి, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ లాంటి ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకు రావాలని కోరారు.

ఆదర్శ పోలింగ్ కేంద్రం సిద్ధం

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఒక ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గోనెగండ్లలోని మండల పరిషత్ బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 236వ పోలింగ్ కేంద్రాన్ని ఆదర్శ పోలింగ్ కేంద్రంగా సర్వాంగ సుందరంగా అలంకరించి తీర్చిదిద్దారు. పోలింగ్ సిబ్బంది బస చేయడానికి అవసరమైన ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, తాగునీరుచ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. ఓటర్లు ఎండవేడికి గురికాకుండా ఆకర్షణీయమైన షామియానాలు వేసి ప్రవేశ ద్వారం వద్ద రంగురంగుల బెలూన్లతో అలంకరించారు. ఓటు వేయడానికి వచ్చే మొదటి ఓటరు ద్వారా దీనిని ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.



గోనెగండ్లలో ముస్తాబైన ఆదర్శ పోలింగ్ కేంద్రం

కౌతాళం : సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లను అధికారులు పూర్తి చేసి ఓటర్లు ఓటు వేసేందుకు సిద్ధం చేశారు. మండలంలో 28,610 మంది పురుషులు, 29,925 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్‌జెండర్ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం 69 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఈవిఎం యంత్రాలను ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు ఏర్పాటు చేశారు. పోలీసు యంత్రాంగం సమస్యాత్మక గ్రామాలను గుర్తించి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎమ్మిగనూరు : నియోజకవర్గంలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం నియోజకవర్గంలోని 272 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామగ్రితో తరలి వెళ్లారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి మాట్లాడుతూ... నియోజకవర్గంలో 272 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 1,250 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని, 300 మంది పోలీసులు బందోబస్తు వెళ్లినట్లు చెప్పారు. సిబ్బందికి ఈవిఎంలు, ఇతర పోలింగ్ సామగ్రిని అందజేశారు. డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ సిఐ మధుసూదన్ రావు, రూరల్ సిఐ మోహన్ రెడ్డిలు పోలీసు స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి భోజన వసతులను కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి

పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ పూర్తి

డబ్బు పంపిణీ అడ్డుకోవాలి

ఎన్నికల సంఘానికి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసి ప్రలోభాలకు గురిచేస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీల వైఖరులను కట్టడి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ఈనెల 11న సాయంత్రంతో ముగిసింది. పోలింగ్‌కు ముంగిట్లో వైసిపి, టిడిపి వంటి ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు పంచుతూ ఓటర్లను ప్రలోభ పెట్టే పనిలో ఉన్నారు. పట్ట పగలే యథేచ్ఛగా సాగుతున్న ఈ డబ్బుల పంపిణీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరపత్రాలు ఎన్ని వేయాలి. కరపత్రాలు ఎక్కడ పంచాలి, స్టిక్కర్లు ఎక్కడ అతికించాలి, ఎక్కడ అతికించకూడదు వంటి చిన్న, చిన్న విషయాలపై శ్రద్ధ పెట్టిన ఎన్నికల సంఘం ఓటర్లను ప్రలోభ పెడుతూ డబ్బుల పంపిణీని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నది. ఎన్నికల సంఘం అధికారులు, పోలీస్ అధికారులు డబ్బుల పంపిణీ విషయంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించి డబ్బుల పంపిణీని అడ్డుకోవాల్సిందిగా ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె .ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నాము.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు మీకే ఓటరుకు కేటాయించిన పోలింగు కేంద్రాలలో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. తాగు నీరు,షెడ్స్, వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేశామన్నారు..పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలుగా ఉన్న ఓటర్లకు తగిన సహకారం అందించేందుకు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాలకు చెందిన సహాయకులను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. వారు త్వరితగతిన ఓటు హక్కు వినియోగించుకునేలా సహాయకులు తోడ్పడతారని తెలిపారు. వికలాంగుల కోసం. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బలగాల ద్వారా భద్రత కల్పించడం జరుగుతోందని, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యత అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లు అందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

విధులకు హాజరుకాని ఉద్యోగులపై చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజనా తెలిపారు. ఆదివారం కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలో 258 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేయగా, వాటిని 21 సెక్టార్లుగా విభజించారన్నారు. పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి సజావుగా అందించడానికి కనీసం 10 పోలింగ్ స్టేషన్లను ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేసి కౌంటర్‌కు కనీసం 2 లేదా 3 సెక్టార్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ విధంగా 258 పోలింగ్ కేంద్రాలకు గాను, 21 సెక్టార్లు, 8 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. సంబంధిత కౌంటర్‌లో పిఒ,ఎపిఒ, ఒపిఒలు, బిఎల్ఒలు ఉంటారన్నారు. అదే విధంగా మరో 3 కౌంటర్లను రిజర్వ్‌డ్ సిబ్బంది కోసం కేటాయించామన్నారు. ఎన్నికల సిబ్బంది రాగానే ముందుగా హాజరు నమోదు చేసుకొని వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్, సెక్టార్ వివరాలను చెబుతామన్నారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి తయారు చేసిన చెక్‌లిస్ట్ ప్రకారం మెటీరియల్‌ను సిబ్బందికి అందజేయాలని .. చెక్ లిస్ట్ ప్రకారం అన్ని మెటీరియల్ లు అందినాయ? లేదా? అనే విషయాన్ని అక్కడే టెంట్‌లో ఏర్పాటు చేసిన టేబుల్స్ మీద కూర్చొని చెక్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ సిబ్బందిని తరలించే రూట్ వాహనాలు



కర్నూలు రిటర్నింగ్ అధికారితో ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎన్నికల అధికారి

సెక్యూరిటీతో వెళ్లే విధంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీలకు రిపోర్ట్ చేయని వారిని సస్పెన్షన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రితో పోలింగు కేంద్రాలకు సిబ్బంది

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ఆదివారం రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగరపాలక కమిషనర్ ఎ. భార్గవ్ తేజ పర్యవేక్షణలో నిర్వహించారు. ఔట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్పాచ్ సెంటర్లో సెక్టార్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కౌంటర్ల వద్ద ఎన్నికల సామాగ్రి అందుకున్న పోలింగ్ సిబ్బంది, పోలింగ్ స్టేషన్లకు చేరుకోవడానికి ఏర్పాటు చేసిన వాహనాలలో రవాణా అయ్యి, వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారని, పోలింగ్ సిబ్బందితో సెక్టోరల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా ఉన్నారని, రిటర్నింగ్ అధికారి తెలిపారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 258 పోలింగ్ స్టేషన్లకు, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 258 అసెంబ్లీ మరియు 258 పార్లమెంట్ ఈవీఎంలు కేటాయించబడ్డాయని, అలాగే శిక్షణ పొందిన 258 పిఓ లు, 258 ఎపివో లు, 1032 ఓపివో లు 13వ తేదీసోమవారం ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్నారని రిటర్నింగ్ అధికారి తెలియజేసారు. అన్ని మౌలిక సదుపాయాలతో పోలింగ్ స్టేషన్లు సన్నద్ధం చేయడం జరిగిందని, ఓటర్లందరూ పెద్ద ఎత్తున పోలింగ్ స్టేషన్లకు విచ్చేసి, తమ రాజ్యాంగ హక్కు మరియు బాధ్యత అయిన ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగరపాలక కమిషనర్ ఎ. భార్గవ్ తేజ విజ్ఞప్తి చేశారు.



ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న అధికారులు



సామగ్రితో పోలింగు కేంద్రాలకు తరలిపోతున్న ఎన్నికల సిబ్బంది



అధికారులకు సూచనలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజ

మహిళలకు సముచిత స్థానం అవసరం

మాతృ దినోత్సవ సందర్భంగా బాలికా క్రీడాకారులను సన్మానించిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మహిళా సాధికారత కోసం దేశాభివృద్ధి కోసం అన్నిరంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలోని పెద్దమార్కెట్‌వద్ద ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపంలో మాత దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలిక క్రీడాకారులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో మహిళలకు గౌరవం లభిస్తుందని చెప్పారు. ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. మహిళా సాధికారికత కోసం చట్టసభలలో సమాన అవకాశాలు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతూనే 10 యేళ్ల తరువాత 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామనడం సరైంది కాదన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లును సవరించి వెంటనే అమలు చేయాలని కోరారు. సమాజంలో మహిళ బాగుంటే ఆ కుటుంబంతో పాటు దేశం కూడా అభివృద్ధి పథంలో పయనిస్తుందని వివరించారు. ప్రస్తుతం మహిళలపై దాడులు అధికం అవుతున్నాయని వాటి నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల వల్ల ప్రస్తుతం మాతా శిశు మరణాల రేట్లు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. దేశంలో గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, గర్భిణీ స్త్రీలకు మంచి పోషక విలువలను ఆహారాన్ని అందించడంతోపాటు వారికి మెరుగైన వైద్య సేవలు అందించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడం కనీస బాధ్యతగా గుర్తించాలని కోరారు. దేశంలో మహిళా ప్రధాన మంత్రి, మహిళా ముఖ్యమంత్రులు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మహిళలకు అందించిన అవకాశాలను అందిపుచ్చుకొని



బాలికా క్రీడాకారులను సన్మానిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

ఆకాశమే హద్దుగా ఎదగాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తైక్వాండో శిక్షకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.